# మరో తరంగం!!

కన్నేపల్లి కామేశ్వరి
దేవరాజు విజయలక్ష్మి




స్కూలుముందు బస్సాగింది.

కండువా హెడ్మాష్టరు బస్సుదిగేకా క్లీనరు కుర్రోడు నూకబస్తాలు దాదాపు రోడ్డుమీద గిరాటేశాడు. నూనెడబ్బాలందించేకా బస్సు తుర్రుమంది.

బడిపిల్లలు బస్తాలు మోసికెళ్తున్నారు.

మూడుమైళ్ళ దూరాన్నున్న సమితి ఆఫీసునుంచి వందన్నర సమాచారాలు మోసుకొచ్చిన హెడ్మాష్టరు ఠీవిగా తన కుర్చీలో కూచున్నాడు.

మేష్టర్లు ఒక్కొక్కరొక్కరుగా అందరూ జతపడ్డారు హెడ్మాష్టరు చుట్టూ.

"మన స్కూలుకి మరో సెకండరీ గ్రేడు అమ్మగార్ని పోష్టు చేశారండీ- రేపు జాయినవుతుంది."

"సమితి వాళ్ళకి మనమీద దయ కల్గిందన్నమాట" చౌదరి.

హెడ్మాష్టరు చిద్విలాసంగా తలపంకించేరు. "అన్నట్టు కాంతారావ్ ఆ అమ్మాయి నిన్ను బాగా యెరిగున్నదట. నువ్విక్కడే పనిచేస్తున్నావని తెల్సి యెంత సంబరపడిందనుకున్నావ్! మందసా కోవాలా మజాగా వుందోయ్.... మీ రమాదేవి!"

రాబోయే అమ్మగారి గురించి నిరవధి

**ఆడవాళ్ళమీద నిందారోపణ చెయ్యడంసులభం. చాలా సందర్భాల్లో, నింద వెనుకనున్న నిజం తెలుసుకుంటే అలా చెయ్యలేరేమో!**

కంగా సాగుతున్న చర్చతో ఆ రోజు మేష్టర్లు క్లాసులకిపోలేదు, కాంతారావ్ తప్ప.

కాంతారావ్ మనసు తెగిన గాలిపటంలా ఊగులాడుతోంది. రమాదేవి.... రమ.... రమ!

నిశ్చలంగావున్న కోనేటిలో ఎవరో తుంటరివాడు విసిరిన రాయి శతకోటి తరంగాలని సృష్టించింది. ప్రతి తరంగం ఒడ్డునితాకి ఓదార్పు చెందుతోంది. ఆఖర్ని పుట్టిన తరంగం ఒడ్డు చేరలేకా, ఓదార్పు చెందనూలేక సతమతమవుతోంది.

ఆ తరంగంలో బడబాగ్ని దాగి వుంది.

ఆ తరంగం విషాదాన్ని మోసుకొస్తోంది.

ఆ తరంగం అపశ్రుతుల మేళవింపు.

.... .... .... .... ....

తన పుట్టుకే పెద్ద అపశృతి.

అక్కపుట్టిన పదిహేనేళ్ళకి, అక్క పెళ్ళైన ఆర్నెల్లకి అమ్మ కడుపున పడ్డాను.

తను కళ్లు తెరవకముందే అమ్మ కళ్ళు మూసింది.

నిస్సహాయుడైన తండ్రి ఏం చెయ్యగలిగేడు?

అక్కా, బావా తన నాదుకోకపోతే ఈ ముప్పై ఏళ్ళ జీవితం మూడోనాడే ముగిసేది.

అలా జరిగినా బాగుండేది. తన బతుకు ఎవర్ని ఉద్ధరిసున్నట్టు? తన బ్రతుకికి ఏ అర్థం ఉన్నట్టు?

## గుంటూరు పాటలు

ఇదే ఇదే గుంటూరు
ఇగ లేదిటు వంటూరు
ఇదే ఇదే గుంటూరు

క్రిష్ణమహల్ హాలుసూడు
కిందనె యెంకన్న మొక్క
లింగులిటుకు జనమెల్లే
లిబర్టి హాలిదే కదా

ఈడనె జూదాల పార్కు
ఎత్తేశా రీ మద్దెల
ఆడెవోళ్ళ ఆడవోళ్ళ
తాడుల్లో పైడి లేక

ఇదిగో జిన్నా టవరు
ఏందో టవరంటె తెలదు
పాకిస్తానం తెచ్చిన
బడా లీడరంట జిన్న

ఇదే పళ్ళ మారుకొట్టు
ఎంత అంటె అంటగట్టు
దరలు మొకంబట్టి పలుకు
దొరలకు పళ్ళెపుడు దొరుకు

పూలంగడి సోకులావు
ముక్కు కనులు మనవి కావు
పదిపైసల సిన్నిదండ
ఏదో తురుముకొందంలే

ఇట్టిటె రష్మంటవేంది
యిందరంట తెల్లబోక

బట్టల బాజారిది మా
కొట్టులోనె కొనమనంతె

కానబోకు నగలకొట్లు
కళ్ళు బైర్లు కమ్మగలవు
స్టీలి త్తడి సరుకు సూసి
సిన్నబోకు మనకు కావు

కన్యకమ్మ గుడి సత్రం
కన్ను నిలిపి కలయజూడు

రైసుమిల్లులవే పైకి
మాసినట్లు కానిపిస్తయి
కొలవరు తూస్తరు బియ్యం
తెలుపు రూకలెత్తుకెత్తు

బండల బాజారిదిగో
బద్రంగా పలుకు. నడు
నుడుగు అడుగు తడబడితే
పడకజారి తప్పదొలే

ఇసికేస్తే రాలనిదిది
ఏందా? పట్నం బజారు
ఇసికి కడ్డ మొచ్చేదది
యేంది? జనం కాదు ధనం

ఇదిగో పప్పుల బజారు
ఇదుగిదో ఏలూర్బజారు
దినుసుకొక్క బజారయిన
అన్ని ఉంటయన్నింట్లో

—అనంతం

జ్ఞానం రాకముందే తండ్రి దూరమయ్యేడు.

సెకండరీగ్రేడ్ ట్రెయినింగ్ పూర్తి చేసి అక్కా, బావలకి నలభైమైళ్ళ దూరంలో ఉద్యోగం సంపాదించుకున్నాడు తను.

వరి ఆదరణలో మరో జీవితాన్ని పోసుకున్న తను నిజమైన జీవితంలోకి అడుగెట్టకముందే వాళ్ళిద్దరూ మాయమయ్యారు.

ఆ రోజు— ఎంత భయంకరమైనది....

మర్నాటి సెంటరుక్లాను కోసం మోడల్ పాఠాన్ని తయారుచేసుకుంటున్న తను బయట సైకిల్ బెల్ గణగణ మ్రోగడంతో వీధిలో కెళ్ళాడు. - ఎదురుగా పోస్ట్‌మేన్.

"ఇక్కడ సంతకం చెయ్యండి" చేసేకా ఎర్రకాగిత మందిచ్చేడు.

దాన్ని చూస్తూనే గుండెలో గుబులు ధైర్యం చిక్కబట్టుకుని చదివేడు.

"మీ అక్కా, బావా తిరుపతి బస్సు ప్రమాదంలో చనిపోయారు-చక్రపాణి."

సప్త సముద్రాలూ భయంకరంగా ఘోషించాయి.

తోక తెగి రాలిపడ్డాడు సూర్యుడు.

ఇంటికి ఎలా చేరగలిగాడో తెలీదు.

కంటతడితో చక్రపాణి చెప్పేడు — తిరుపతి యాత్రకి ఊళ్ళో చాలామంది బయల్దేరేరట. వీధి వాళ్ళ ప్రోద్బలంతో అక్కా, బావాకూడా! కొండ మీదికి పోయే బస్సులు రెండు ఒకేసారి వచ్చాయట. "మొదటి బస్సు నిండిపోయింది. రెండో బస్సులో అక్కా, బావా మాత్రమే తమ ఊరివాళ్ళట. మొదటి బస్సు క్షేమంగానే మీదికి చేరిందిట- పది నిముషాలు ఆలస్యంగా బయల్దేరిన రెండోబస్సు గతితప్పి కొండ అంచుల్ని చీల్చుకుని లోయలోకి దొర్లిపోయిందట. చక్రపాణినోట ఆ కథ వింటుంటే గుండె తరుక్కుపోయింది. ఎక్కిళ్ళు ఎగిసిపడే గుండెలు. గతపుటాలోచనల మధ్య ఎన్ని రాత్రులు. ఎన్ని పగళ్ళు నడిచాయో—

బావ తనకి మిగిల్చిపోయిన పెంకుటింటిని అమ్మి ఆ ఊరితో బంధాన్ని త్రెంచుకోవాలని నిశ్చయించి చక్రపాణికి ఉత్తరం వ్రాశాడు.

చక్రపాణి బేరంపెట్టేడు-రిజిస్ట్రేషనుకి రమ్మని జవాబువ్రాశాడు.

హీనక్రయానికి యిల్లుమరొకరి ఆధీనమయింది.

ఈ ఒక్క రాత్రి మాత్రమే ఈ యింటితో అనుబంధం.

ఈ యింటిలోనే తను తప్పటడుగులు వేసింది. ఈ యింటిలోనే ఓనమాలు దిదింది. ఇక్కడే వ్యక్తిత్వాన్ని దిదుకున్నది. ఈ యింటిలోనే తెలిసీ తెలియని ప్రేమ పాఠాలు నేర్చుకున్నది.

ఈ పెరట్లోనే సత్యతో బొమ్మలపెళ్ళి చేసికున్నది. ఈ వరండాలోనే రమని చెంపకాయ కొట్టింది.

ఈ యింటి ప్రతిరేణువు అక్కా, బావల అన్యోన్య దాంపత్యంతో పులకించింది.

ఇదే ఇల్లు - తన జీవితాన్ని భయంకరమైన మలుపు త్రిప్పింది.

తన బ్రతుకులో తొలిసారిగా విషాదాన్ని ఒలికించింది.

సన్నగా గాజుల చప్పుడు - తన ప్రక్కగా.

గుండె ఝల్లుమంది. క్రొవ్వొత్తి వెలిగించేడు.

రమ!!

"నువ్వా —??"

రమ జవాబు చెప్పలేదు. ఉబికే కన్నీటిలో రెండు క్రొవ్వొత్తులు కన్పిస్తున్నాయి.

"ఎందుకొచ్చావు రమా?"

"కాంతా - నువ్వు పూర్తిగా వెళ్ళిపోతున్నట్టేనా?" - అతి నెమ్మదిగా.

"అవును రమా - యింకా యిక్కడ ఏమిమ్మిగిలిందని?"

"మే మెవరమూ నీ కేమీ కామా కాంతా? ఈ వూరిమీద నీకు మమకారం లేదా?"

నిజమే-ఈ వూరు విడిచిపెట్టాలంటే దిగులుగానే వుంది.

కానీ యింకా మిగిలిందేవిటి? - తన హృదయాన్ని శిలలామార్చిన ఈ ఊళ్ళో జీవితంలో మాధుర్యాన్ని హరించి చేదు

మాత్రమే మిగిల్చిన ఈ పూళ్ళో ఎలా పుండగలదు? అదే అన్నాడు రమతో.

"జీవితాన్ని గురించి భాష్యం చెప్పలేను గానీ- నీకు జరిగిన ఎ కొద్దిపాటి నష్టానికో నీ చుట్టూ అల్లుకున్న ఎన్నో ఆశల్ని నేల కూల్చడం తప్పుకాదా కాంతా?"

విచిత్రంగా చూసేడు.

"అవును కాంతా-నా మన సేవిటో నీకు చెప్పాలి. న న్నె ప్పు డూ ఆ దృష్టితో చూళ్ళేదు నువ్వు. కానీ- ఆడదాని హృ ద యంలో రూపుదిద్దుకున్న మగవాడు ఎంత అదృష్టవంతుడో తెల్సా!"

ఆమె అంతరంగం అవగతమయింది తొలిసారిగా.

తన ఛిద్ర హృదయంచుట్టూ అంద మైన అమ్మాయి ఆశ అల్లుకుంటోంది ప్రేమ రాహిత్యంతో, స్త్రీ ద్వేషంతో కుత కుతలాడిపోతున్న త న చితా భస్మంలో ప్రేమ పన్నీరు వృథాగా కురిపిస్తోంది.

"లేదు రమా! ఆడదంటే నాకు సద్భావంలేదు. నమ్మకం లేదు. పిచ్చికోర్కెల పెంచుకోకు. సత్యని ప్రే మి ం చా ను. అందుకోలేకపోయాను. నువ్వు ప్రేమిస్తున్నావు, అంగీకరించలేను...."

రమ దాదాపు పది నిమిషాలు మాట్లాడ లేదు. నిశ్శబ్దంగా కన్నీరు కారుస్తోంది.

నీ గుర్తుగా నీ ఫొటో కనీసం ఇస్తావా కాంతా?" నీరసంగా అడిగింది.

ఉద్యోగంలో చేరిన కొత్తలో తీయించు కున్న ఫొటో ఇచ్చేడు.

"నీతో చెప్పవలసినవి ఎన్నోవున్నాయి గానీ,నువ్వు వినే పరిస్థితిలో లేవు. నువ్వు నన్ను మరిచిపోయినా- నేను నిన్ను మరు వను కాంతా."

* * *

పేరు పేరునా అందర్నీ పరిచయం చేసేక కాంతారావుని చూపుతూ హెడ్మాష్టరు "ఈయన్ని పరిచయంచేసే శ్రమ మాత్రం తగ్గించేరు నాకు. మీకు పరిచయస్తుడే కాబట్టి మీ కన్నివిధాల సదుపాయాలు చూడ్డం ఈయనకే వదిలేస్తున్నాను" కాంతారావు మొహంలో యే భావమూ కనపర్చ లేదు.

దూరంగా సన్నాయి వాద్యం.

హెడ్మాష్టరు లేచి నించున్నాడు "ఈ పూట బడి కొద్దిగా వేగంగా విడిచి పెట్టేద్దాం సుందర్రావుగారు మనందర్నీ వాళ్ళమ్మాయి పె ళ్ళి కి ర మ్మ ని మడీ మరీ చెప్పేరు. రాత్రికి భోజనాలుకూడా అక్కడే...."

పాపారావు క ల్పి ం చు కు న్నా డు. "సరస్వతి నిన్న మొన్నటి పిల్ల. ఇంకా ఈ బ డి లో నే చదువుకుంటున్నట్లని పిస్తుంది నాకు. అ ప్పు డే పెళ్ళికూతు రయింది...." ప్రభాకరరావు న న్న గా నవ్వేడు." అందరికీ పెళ్ళిళ్ళవుతున్నాయి- మన కళ్ళెదుటే పాపల్నికూడా ఎత్తుకుంటున్నారు. కాంతారావ్‌కి మాత్రం పా ప ం క ళ్యా ణ యో గ ం రాలేదు. పప్పన్నం ఎప్పుడు తినిపిస్తాడోగానీ...."రమ కాంతారావ్ కళ్ళల్లోకి గుచ్చిచూసింది.

కాంతారావ్ తల దించుకున్నాడు.

* * *

అక్క వ్రాసిన ఉత్తరాన్ని ఎన్నిసార్లు చదివాడో లెక్క లేదు. "సత్యవతంటే నీకు చిన్నప్పట్నుంచీ ప్రత్యేకమైన



# క్యాన్సరు విముక్తి



నా పేరు వై. నాగరత్నం వయసు 50 సంవత్సరములు, సంతానము 7 గురు పిల్లలు, నా పొత్తి కడుపులో నొప్పి ప్రారంభమై ఎర్రని గడ్డ ప్రారంభమైనది. అప్పుడు నేను డాక్టర్స్‌కి చూపించగా క్యాన్సరు అను పత్రికి వెళ్ళమని సలహా ఇచ్చారు. క్యాన్సరునిపుణులు నన్ను పరీక్షించగా నా గర్భకోశానికి క్యాన్సరు వున్నట్లు నిర్ణయించి 16 కరెంటు చికిత్స ఇచ్చారు. అంతేగాక అతప్రైవేటువైద్యం కూడా తీసుకున్నాను. లాభము లేక పోయింది. తుదకు చిక్కడపల్లిలో ఉన్న డా॥ యం. బాబూరావుగారి దగ్గర కొంతరు వ్యాధిగ్రస్తులు నయమైనట్లుగా తెలుసుకొని, అక్కడికివెళ్ళి చికిత్స తీసుకున్నాను. ఈ విధముగా 12 వారముల మందు డా॥ యం. బాబూరావుగారి దగ్గరవాడి, తదుపరి క్యాన్సరు నిపుణుల దగ్గరికి వెళ్ళి పరీక్ష చేయించుకొనగా నాకు క్యాన్సరు లేదని నిర్ణయించిరి. నాకు ఉన్న బాధలు పోయాయి. నేను నా పిల్లలతో, భర్తతో హాయిగా ఉన్నాను. ఈ భయంకర వ్యాధినుండి డా॥ యం. బాబూరావుగారు నన్ను రక్షించినారు. నేను వారికి జన్మాంతరము ఋణపడివున్నాను. వారి భార్యాపిల్లలు చల్లగావుండాలని దేవుడిని ప్రార్థించుచున్నాను. ఇట్లు,

వై. నాగరత్నం. C/o వై. సత్యవేదం
ECIL. N.I.D Section, పోస్టు: మౌలాలి,
చర్లపల్లి, హైదరాబాదు.

| డాక్టరుగారి అడ్రసు | ఫోను | సంప్రదించు రోజులు |
|---|---|---|
| 1. క్యాన్సర్ ఇన్‌ఫర్మరీ 1-1-271/3 చిక్కడపల్లి హైదరాబాద్-20 | ఫోన్: 64735 | ప్రతి గురువారము శుక్రవారం |
| 2. మద్రాసు C/o హోటల్ సుధారా ఉస్మాన్‌రోడ్, టి. నగర్ మద్రాసు-17 | ఫోన్: 445164 | ప్రతి శనివారము |
| 3. బెంగుళూరు C/o బృందావన్ హోటల్ యం జి రోడ్ బెంగుళూర్-1 | ఫోన్: [illegible] | [illegible] |
| 4. బొంబాయి C/o [illegible] రైల్వే స్టేషన్ ఎదుట అంధేరీ (వెస్ట్) బొంబాయి. | ఫోన్: [illegible] | [illegible] |




ఇష్టమని మాకు తెల్సు. అందుకే నీ అంగీకారం కోరడం లేదు. సత్యతో వచ్చేనెల్లో నీ పెళ్ళి నిర్ణయించేం. నువ్వొకసారి ఇక్కడికి వస్తే మిగిలిన విషయాలు మాట్లాడుకోవచ్చు.."

సత్యతో పెళ్ళి !!

చిన్నప్పట్నుంచి సత్యంటే ప్రాణం తనకి.

తనకన్నా రెండేళ్ళు చిన్నది. పెద్దపెద్ద కళ్ళతో, కుదురైన ముక్కుతో పసి మిఛాయతో మెరిసిపోయేఅందాలభరిణె సత్య.

సత్య ప్రతి కదలిక ఒక ప్రత్యేకత నింపుకుంది.

చిన్నప్పుడెప్పుడో సత్యతో జరిగిన బొమ్మలపెళ్ళి తనలో ముద్ర వేసుకుంది.

పెరిగే తన హృదయంలో సత్యరూపం వృద్ధిచెందింది.

సత్య తండ్రి ప్లీడరు గుమాస్తా.

చాలీచాలని ఆదాయంతో యిబ్బందుల్లో మునిగి తేలుతున్న ఆ కుటుంబాన్ని అక్క ఆదుకునేది. బావ యెన్నడూ అడ్డుచెప్ప లేదు.

ఆర్థిక బాధల్ని మరచిపోయే ప్రయత్నంలో సత్యతండ్రి త్రాగుడికి బానిసయ్యాడు. బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తూ చీటికీ మాటికీ తల్లిమీద చెయ్యి చేసుకునే తండ్రిని చూస్తే సత్యకి విపరీతమైన అసహ్యం.

తండ్రి మొహం చూడ్డానికి కూడా అసహ్యించుకునేది.

అంచేత- తండ్రి ఇంటికి చేరే సమయానికి తమ ఇంటికి వచ్చేది.

రానురాను సత్య తమ ఇంటి సభ్యురాలయింది.

రమ- సత్యకన్నా ఏణ్ణర్థం చిన్నది.

సత్యలా కలుపుగోలుకాదు. ఎక్కువగా మాట్లాడేదీ కాదు.

వ్యక్తురాలయ్యేక కూడా సత్య రాకపోకలు మానలేదు.

కూతురి ఆంతర్యం తెలిసిన ఆమె తల్లి ఏ అభ్యంతరమూ చెప్పలేదు.

సత్యలో క్రొత్త అందాలతోపాటు, క్రొత్త భావాలు చెలరేగేవి.

అక్క, బావల దాంపత్యాన్ని దగ్గరగా పరిశీలించేది.

అన్యోన్యంగా కాపురంచేసే ప్రతి జంటని పరిశీలించి తమ కుటుంబంతో పోల్చి చూసేది.నిరాశ చెందేది.

సత్య తన గుండెల్లో వెలిగే దీపం.

సత్యని చూడని రోజు అశాంతితో అలమటించేవాడు.

ఏ సత్య కోసమైతే యిన్ని సంవత్సరాలుగా కలలు కన్నాడో ఆ సత్యే తన యిల్లాలు కాబోతోంది.

తన యింటి దీపం కాబోతోంది శాశ్వతంగా.

తన మనసెరిగి ఈ పెళ్ళి కుదిర్చిన అక్క, బావల అనురాగానికి కళ్ళు చెమర్చాయి.

పెళ్ళిరోజు దగ్గరయ్యే కొలదీ చెప్పలేని ఆరాటం, ఆత్రుత.

సత్యతో ఒక్కసారి మాట్లాడగలిగితే చాలును.

సత్య రావడం మానేసింది పూర్తిగా, స్త్రీ సహజమైన సిగ్గు కాబోలు.

ఆకాశమంత కాకపోయినా అందమైన పందిరి వెలిసింది ఇంటి ముందు.

మంగళవాయిద్యాలు, మామిడాకు తోరణాలు క్రొత్త ప్రపంచాన్ని సూచిస్తున్నాయి.

తెల్లారితే పెళ్ళి !!

ప్రతి మనిషి జీవితం ఊహించలేని మలుపు తిరిగేది పెళ్ళితోనే.

రేపటి గురించి కమ్మని ఊహల్లో ఏ తెల్లారు ఝామునో నిద్రపట్టింది. నిద్ర లేచేసరికి అంతా గందరగోళంగా వుంది.

సత్య కనిపించడం లేదట!

తోటలూ, తోపులూ గాలించేరు. చెరువులూ, నూతులూ అన్నీ వెతికేరు- ఫలితం శూన్యం!

పెండ్లికొచ్చిన చుట్టాలు ఒక్కొక్కరుగా వెళ్ళిపోతుంటే అంతా వింతగాఉంది.

సత్యతల్లి హృదయ విదారకంగా ఏడుస్తోంది.

అక్క గది తలుపులు బిడాయించుకుంది.

బావ ఆడదానిలా కన్నీరు కారుస్తున్నాడు నిశ్శబ్దంగా.

ఆ మర్నాడే తిరిగి స్కూల్లో జాయినవుతుంటే తోటి ఉపాధ్యాయులు వింతగా చూసేరు!

ఎవరెన్ని అడిగినా తను మౌనం వహించేడు.

అతిప్రయత్నమ్మీద క్రొత్త ఊరికి బదిలీ చేయించుకున్నాడు.

అక్క, బావా తరువాత ఎన్నోసంబంధాలు చూసేరు - తనే ఒప్పుకోలేదు.

సత్య స్థానంలో మరొకర్ని ఊహించలేడు.

జీవితంలో పెళ్ళి అంటూ చేసుకోకూడదని నిర్ణయించుకున్నాడు.

ఇంతకన్నా తిరస్కృతి ఏముంటుంది గనుక?

సత్యకి తనని పెళ్ళాడ్డం ఇష్టం లేకపోతే తెగేసి చెప్పెయ్యవలసింది,

అంతేగాని నలుగురిలో తన జీవితాన్నిలా అపహాస్యం చెయ్యడం భావ్యం కాదు మనసు విరిగిపోయింది.

ఏ ఆడదాన్ని చూసినా సత్య తనకు చేసిన అవమానమే గుర్తుకొస్తోంది.

ఏ యింట పెళ్ళి బాజా విన్నా తన గుండెల్లో మంట ప్రారంభ మవుతోంది.

* * *

దాదాపు నలభైమంది ఉపాధ్యాయులతో సెంటరుక్లాసు కలకల లాడుతోంది. మారుమూల పల్లెల్లో విసిరివేయబడ్డ వుపాధ్యాయులు నెలకోసారి కలుసుకో గలిగేదీ,కష్టసుఖాలు చర్చించుకో గలిగేది సెంటరు క్లాసుల్లోనే.

మోడల్‌పాఠం పూర్తవగానే సభాధ్యక్షుడు వ్యాసం ప్రకటించేడు. ఆనాటివ్యాసం

"ఆధునిక సమాజంలో స్త్రీ."

అలవాటు ప్రకారం జయరామ్ ముక్కుతూ, మూల్గుతూ ప్రారంభించేడు: వచ్చీరాని తన తెలుగు పదజాలంతో శ్రోతల్ని 'కోమా' లోకి నెట్టేస్తూ. తరువాత కర్రి పురుషోత్తం మేషారు అనర్గళంగా ఉపన్యసించేరు. సామాజిక వాదంతో ప్రారంభమయిన ఆయన ఉపన్యాసం ఆధ్యాత్మిక వాదంతో ముగిసింది. మరో ఇద్దరు మేష్టర్లు అటూ, ఇటుగా మాట్లాడేరు. ఆడదాని ప్రసక్తిగూర్చి, కాంతారావ్ మనసెందుకో రాజీపడ్డానికి ఒప్పుకోలేదు.

ఆడది— ఆడది— ఆడది.

ఆడది— దేవతట !

ఆడది— రసార్ద్ర హృదయమట !

కాంతారావు భావ సంఘర్షణకి తట్టుకోలేక విసురుగా వేదికదగ్గరకు నడిచేడు.

"ఆడది రాక్షసి, హృదయంలేని రాతి బొమ్మ. అనాదినుంచి మగజాతిని వెర్రివాళ్ళని చేసి ఆడించే మహాపాతకి. ఆడదాని కారణంగానేచరిత్ర పుటలు రక్తంతో తడిసేయి. ఆడదాని కారణంగా సామ్రాజ్యాలు తల్లక్రిందు లయ్యాయి. ఆడదాని కారణంగానే అన్యాయం, అక్రమం సమాజంలో చోటు చేసుకున్నాయి. ప్రపంచంలో ఏ కాలమైనాసరే, అన్ని సమస్యలకి మూల బిందువు ఆడదే.

"ఆడదానికి లేని గొప్పతనాన్నంటగట్టి అందల మెక్కించింది మనమే. అందల మెక్కిన ఈ ఆడది మనల్ని శాసిద్దామని అనాది నుంచి ప్రయత్నిస్తునే వుంది. ఒక జీవితాన్ని అపహాస్యం చేసే అధికారం ఎవరిచ్చారీ ఆడదానికి? ఒక హృదయాన్ని ముక్కలు చేసే అధికారం యెవరిచ్చారీ ఆడదానికి? అందమైన త్రాచుపాముఆడది. ఆడదానిలో ప్రేమ, కరుణ, త్యాగం, సహనం యిలాటి అందమైన పదాల్ని వెతకటంలో అర్థంలేదు.

"పురాణయుగం కానీ, ఆధునికయుగం కానీ ఆడదాని స్థానం అట్టడుగున వున్ననాడే మగవాడి దయాదాక్షిణ్యాలమీద ఆడదాని జీవితం శాసింపబడే రోజే మన సమాజం ప్రగతిపథం త్రొక్కుతుంది. అలా కానినాడు మన గతి తిరోగతే...."

చప్పట్లతో హాలు దద్దరిల్లిపోయింది.

సరోజినీ, మేరీ కృపాకరం, కామేశ్వరీ, రజియాసుల్తానా సిగ్గుతో తలలు దించుకున్నారు.

చప్పట్లు సద్దు మణగక ముందే వేదిక మీద నిలబడింది రమాదేవి.

కాంతారావ్ వులిక్కిపడ్డాడు.

హాలంతా నిశ్శబ్దం.

"వ్యక్తిగతమైన దురభిప్రాయంతో ఆడజాతినే ఘోరంగా చిత్రీకరించడం అన్యాయం.

"సీత, సావిత్రి, దమయంతి, చంద్రమతి-అన్నికథలూ, ఆ కథల్లో ఆడదాని ఔన్నత్యం అందరికీ తెలిసినదే కాబట్టి వాటి గురించి ప్రత్యేకించి చెప్పను.

త్రాగుబోతు భర్తతో ఏ సంతోషాన్ని నోచుకోక తను కన్న పిల్లలకోసం, వాళ్ళ భవిష్యత్తుకోసం రోజుకోమారు నరకాన్ని చూసే స్త్రీలో ప్రేమలేదా తన బిడ్డలమీద?

"తల్లితండ్రు లెరుగని ఒక పసిగుడ్డుని తీర్చిదిద్దేందుకు తన మాతృత్వాన్ని త్యాగంచేసే ఒక అక్కలో ప్రేమ ప్రవహించలేదా ?

"తన రెక్కల మీదబ్రతికే తమ్ముళ్ళనీ, చెల్లెళ్ళనీ సమాజంలో నిలబెట్టేందుకు ప్రాకృతికంగా తనలో జనించే ఎన్నో కోర్కెల్ని సమాధిచేస్తూ మానసిక క్షోభతో అలమటించే ఆధునిక స్త్రీలో త్యాగమన్నది కానరాదా ?

"మగవాడి స్వార్థంతోపతనమయ్యే ఒకే ఒక బలిపశువు ఆడది కాదా ?

"ఆడదానికి రక్షణలేని ఈ సమాజంలో ఇంకా ఆడదాన్ని దుయ్యబట్టడం, మిగిలిన వాళ్ళు వత్తాసు పలకడం విజ్ఞులైనవారికి న్యాయమా ?"

మరోమారు హాలు దద్దరిల్లిపోయింది.

కాంతారావ్ ఏదో చెప్పబోయాడు. మిగిలిన మేష్టరు అతన్ని పట్టించుకోలేదు.

రమాదేవి వెక్కి వెక్కి ఏడుస్తోంది వేదికమీదే.

ఆనాటికి సమావేశం పూర్తయింది బరువైన వాతావరణంలో.

ఇంటి త్రోవపట్టే ప్రతి ఉపాధ్యాయ హృదయంలోనూ భావ సంఘర్షణ కొద్ది కొద్దిగా చోటుచేసుకుంది.

"ఈ ఏడు సంవత్సరాల కాలంలో నీ దృక్పథంలో రవంత మార్పు వచ్చిందేమోనని ఆశపడ్డాను కాంతా - కాని నాది భ్రమ. అక్క నిన్ను చెయ్యరాని అవమానం చేసినట్టు బాధపడి స్త్రీ ద్వేషంతో కుతకుతలాడిపోతున్నావే కానీ, ఎందుకలా చేసిందో యెన్నడైనా ఆలోచించావా? జీవితంలో తిరిగి రాని ఒకే ఒక అదృష్టాన్ని కాలదన్ని తన వూరిని, తన వాళ్ళని వదలి అక్క యెందుకు పారిపోయిందో యెప్పుడైనా తర్కించుకున్నావా?"

కాంతారావు మొహం ఎర్రబారింది.

"ఎందుకా? సత్యది చిన్నప్పట్నించి విచిత్ర తత్వం. అందనివాటిని ఆశించి అందేవాటిని విదుల్చుకునే ఆడజాతికి మరో ప్రతీక సత్య. సత్యకావలసింది

ఊరగాయలకు అమూల్యమైన నూనెలు
అగ్‌మార్కు కాబడిన
A. S. బ్రాండ్ పప్పు నూనె
మేషన్ బ్రాండ్ నువ్వుల నూనె
❋ ఊరగాయలను మెత్తబడనీయవు. ❋ బూజు పట్టనీయవు.
❋ చాలాకాలము నిల్వయుండును. ❋ అమితముగ రుచినికలుగజేయును
16, 4, 2 కేజీల డబ్బాలలో ప్యాకింగ్ చేయబడుచున్నవి.
ఇండియన్ గవర్నమెంట్‌వారి అగ్‌మార్క్ సీలునుగమనించికొనుడు
డిపోలు : * డా. ఉశక్కి స్ట్రీట్ తెనాలి. ఫోన్ : 150
* 1-3-166, రాజా మొదలియార్ స్ట్రీట్.
కలాసిగుడ, సికింద్రాబాద్. ఫోన్ : 76160
బళ్ళారి, గుంతకల్, విజయవాడ, ఒంగోలు, మద్రాసు, నంద్యాల, బరంపురం, కలకత్తా, జెంషెడ్‌పూర్, నాగపూర్‌లలో మా ఏజెంట్లు కలరు.
Manufacturers స్థాపితం : 1911
అంబటి సుబ్బన్న & కో., సామర్లకోట
ఇండియాలో కెల్లా పెద్ద అగ్‌మార్కు జింజిలీ ఆయిలు ప్యాక్టర్సు

సంఘర్షణ

సంచలనాత్మక నవల చదవండి

రచన : M. K. శెట్టి

విప్లవవాది ప్రభాకర్ కాలేజి విద్యార్థిని ప్రేమలతల ప్రవిమల ప్రణయగాధ

ధర : రు. 10/-

అడ్రసు :

M. K. CHETTY,
No. 4, Thambu Naicken St.,
MADRAS-1.

ఇంటివద్ద నేర్చుకోండి

వ్యాపార అక్కౌంటులు. 3 మాసముల పోస్టల్ ట్యూషన్. నెలకు రు. 10/-లు ఫీజు. సర్టిఫికెటు ఇవ్వబడును. ప్రాస్పెక్టసు ఉచితం.

Imperial Institutes (ND)
Doriwalan,
New Delhi-110 005.

FREE FREE

తెల్ల మచ్చలు

"స్వేత్రమోచన్" ఆయుర్వేద ఔషధాన్ని వాడిన మచ్చల రంగు మూడు దినములలో మారగలదు. వేలకొలది ప్రజలు దీనిని గొప్పగా కొనియాడియున్నారు. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపుతాము. వెంటనే వ్రాయండి.

INDIRA AYURVED Bhavan (4)
P O: Katri Sarai (Gaya)

దీర్ఘవ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం. అంగము చిన్నదై అవకుర కాలమందు అసంతృప్తి. శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా రండి.

డా॥ దేవర, ఫోన్ 551, మార్వాడి గుడివద్ద, తెనాలి.

బ్రాంచి : 5/1. బ్రాడిపేట, గుంటూరు-2


సంసారపక్షమైన క్రమబద్ధ జీవితం కాదు. కథల్లో, సినిమాల్లో కనిపించే విలాస జీవితం. ఇంకా సూటిగా చెప్పాలంటే సత్య కోరుకునేది ఒకే ఒక మగవాడితో సంసారం కాదు...."

"కాంతా -" బిగ్గరగా అరిచింది రమ.

"నీలో ఇంత దారుణమైన ఆలోచన లున్నాయని, నీ మనసు ఇంత వక్రంగా ఆలోచిస్తోందని తెలీదు నాకు. ఒకే కోణంలో ఆలోచించే నీలో సంస్కారాన్ని వెతకడం నాదే తప్పు. అక్కని ఇంత నీచంగా చిత్రించే అర్హత నీకులేదు ...."

పెట్టె అడుగున చీర మడతల క్రింద పదిలంగా దాచిన కవరు తీసింది రమ.

"ఇది బయటపెట్టాల్సిన అవసరం ఎన్నటికీ కలగదనుకున్నాను. కానీ అక్క వ్యక్తిత్వాన్ని కించపరిచే నిన్ను సరిదిద్దాల్సిన అవసరం నాకుంది. ఇది చదువు— అంతా అర్థమవుతుంది."

కవరు అందించి పెరట్లోకి వెళ్ళిపోయింది రమ.

మడతలుపడ్డ కాగితాన్ని జాగ్రత్తగా విప్పేడు.

అది సత్య వ్రాతే. ఏడేళ్ళ క్రిందటి తేదీ.

అక్షరాలంబడి కళ్ళు పరిగెడ్తున్నాయి.

రమా—

రెండు నెలలయిందికదూ నేను లేచిపోయి!

లేచిపోయిన ఈ అక్కమీద నీకు అసహ్యంగా ఉందికదూ!

నలుగురూ నన్నో పతితగా చిత్రీకరిస్తున్నారు కదూ.

ఆడిపోసుకుంటున్న ఈ నలుగురూ ఆడదాని అభిప్రాయాల్ని గౌరవించేరా యెన్నడైనా?

ఈ పెళ్ళంటే నా కిష్టమో లేదో ఎవరైనా నన్నడిగేరా అసలు?

తెల్లనివన్నీ పాలు, నల్లనివన్నీ నీళ్ళనుకున్న పిచ్చిదానివి నేను, ఆ పిచ్చితనం నన్ను కాటేసిందని, నా జీవితాన్ని నాశనం చేసిందని నీకుగాక ఎవరికి చెప్పను?

కాంతారావు మంచివాడు. అలాటి భర్త దొరకడం ఏ ఆడదానికైనా నిజంగా అదృష్టమే.

ఈ అదృష్టాన్ని కాదని యెందుకు పారిపోయానో చెబితే తట్టుకోగలవా రమా?

ఒక త్రాగుబోతు తండ్రికి కూతురిగా పుట్టి జీవితమంతా అశాంతితో నలిగిపోయే దురదృష్టం ఏ ఆడపిల్లకీ రాకూడదు.

అశాంతితో నలిగే నా మనసుని కాంతారావు స్నేహం చల్లని పువ్వులా అతని అక్కా, బావల అభిమానం పిల్లతెమ్మెరలా సేద తీర్చింది.

'జీవితమంటే ఇలా వుండాలి' అనుకునే దాన్ని వాళ్ళని చూసి.

కాంతారావు బావ వాళ్ళక్కకిచ్చే గౌరవాన్నీ, పంచే అనురాగాన్ని చూస్తూ ఆవిడ అదృష్టానికి కొద్దిగా అసూయ పుట్టినా అది తాత్కాలికమే.

నాకు తెలీకుండానే వాళ్ళక్క స్థానంలో నన్నూహించుకునే దాన్ని.

అతన్ని చూస్తూ మైకంలో అన్నీ మరచిపోయేదాన్ని.

ఆ మైకం నన్నెంత దూరం నడిపించిందో తెలిసేసరికి నేను నాశనమైపోయాను.

నాలో బలహీనత కనిపెట్టిన కాంతారావు బావ నన్ను పాతాళంలోకి దిగజార్చేడు.

మా బంధం యిలానే సాగిపోవాలంటే కాంతారావుని నేను పెళ్ళాడాలని వికృతంగా అతను చెబ్తుంటే నా గుండె బ్రద్దలయింది.

ఈ చదరంగంలో కాంతారావు పావు.

ఈ దొంగాటలో కాంతారావు కళ్ళకి ముసుగు.

నాకెందుకో మనసెదురు తిరిగింది.

జీవితంలో అన్ని దశల్లో దురదృష్టాన్నే చవిచూసే కాంతారావుని పెళ్ళాడి అతని కలల్ని ఖూనీ చెయ్యగలనా!

అతని స్వచ్ఛమైన ప్రేమని, అనురాగాన్ని తట్టుకోగలనా?

అందుకే రమా - అందుకే, నేను లేచిపోయాను.

ఏ ఉచ్చులూ నీ చుట్టూ బిగుసుకోక ముందే నిన్ను హెచ్చరిస్తున్నాను రమా—

నువ్వైనా సుఖంగా బ్రతకాలి.

ఇంకెన్నడు కానరాని నీ అక్క,

—సత్య

కాంతారావు కళ్ళముందు అగ్ని పర్వతాలు బ్రద్దలౌతున్నాయి.

అంతరంగంలో భూకంపం.

వడిగా పెరట్లోకి పరిగెత్తేడు. మల్లె పందిరి నీడలో రమ.

మల్లెలు తెల్లగా స్వచ్ఛంగా ఉన్నాయి.

విరిసిన బొండుమల్లెల్లో సత్య రూపం అస్పష్టంగా కన్పిస్తోంది. ●

